
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
6 నవంబర్ 2024
పేజీలు : 08



# బడాబాబుల భూపందేరం

## రూ.100 కోట్ల భూమిలో.. రియాల్టర్ల పాగా

- భూదాన్ భూములను పట్టా భూములుగా మార్చి క్రయ విక్రయాలు
- రైతుల నుంచి రియల్టర్ల కొనుగోలు
- మరోసారి తెరపైకి భూదాన్ భూముల వ్యవహారం
- ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నా మాకు అభ్యంతరం లేదు

షాద్ నగర్ (జనంసాక్షి) :
రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ శివారులోని సర్వే నంబర్ 191 193లో 25 ఎకరాల భూదాన్ భూమి ప్రస్తుతం ఆ భూముల విలువ 100 కోట్ల పై మాటే అయితే 1972లో బోయిన్‌పల్లి రాంచంద్రయ్య గౌడ్ అదే గ్రామానికి చెందిన భూమి లేని నిరుపేద రైతులకు 25 ఎకరాల భూమిని భూదానం చేశారు కాలక్రమేన రానురాను 2005వ సంవత్సరంలో ఆ భూమిని పట్టా భూములుగా మార్చి క్రయవిక్రయాలు జరపడం తో బోయిన్ పల్లి రాంచంద్రయ్య మరణించారు తదానంతరం విషయం తెలుసుకున్న బోయిన్ పల్లి రాంచంద్రయ్య కుమారులు బోయిన్ పల్లి యాదగిరి గౌడ్ బోయిన్‌పల్లి నర్సింలుగౌడ్ అప్పటి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో పిర్యాదు చేశారు అనంతరం కోర్టును ఆశ్రయించారు మిగితా మెయిన్‌లో

# హనుమాన్ దేవాలయంలో విగ్రహాలు ధ్వంసం

- ఎయిర్‌పోర్టు కాలనీ చుట్టుముట్టు భారీ బందోబస్తు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ దేవాలయాల విగ్రహాలకు భద్రత లేదు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్.
- హిందూ సంఘాలు ఆందోళనలు



మిగితా మెయిన్‌లో

# వినూత్న పద్ధతిలో చిన్నారి జన్మదిన వేడుకలు

**తాండూరు నవంబర్ 5(జనంసాక్షి):**
నేటి సమాజంలో ప్రతి ఓక్కరు చిన్న పెద్దా అనే బేధం లేకుండా జన్మదిన వేడుకలు కేక్ తో జరుపుకుంటారు.కాని 24వ వార్డు కు చెందిన కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్ ముద్దుల పుత్రిక సాహితీ జన్మదిన వేడుకల్లో ఫ్రూట్స్.తో కేక్ ను తయారుచేసి అందరిని అకట్టుకున్నారు.జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతిఓక్కరికి వినూత్న పద్ధతిలో ఫ్రూట్ ను పంచారు.దీంతో పలువురు సాహితీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆశీస్సులు అందజేశారు.జన్మదిన వేడుకలో కేక్ కు బదులుగా ఫ్రూట్స్ తో తయారు చేసిన కేక్ పలువురిని అకట్టుకుంది.



# ముదిరాజుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

◆ తలకొండపల్లి ముదిరాజుల మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**తలకొండపల్లి నవంబర్ 05(జనంసాక్షి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల సమీపంలోని దేవకి గార్డెన్లో మంగళవారం మండల ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు బొల్లా యాదగిరి అధ్యక్షతన ముదిరాజుల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మండల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు పుట్ట శేఖర్,ఎఫ్ సిఎస్ డైరెక్టర్ ముక్తాల వెంకటయ్య,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ్మ,కల్వకుర్తి మార్కెట్ మాజీ డైరెక్టర్ శ్రీకాంత్ హాజరైనరు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల సంక్షేమం అభివృద్ధి కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను బీసీ,డీ నుండి బీసీ ఏ,కి మార్చాలని,ఉద్యోగ రాజకీయాలలో ప్రాధాన్యత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామంలో మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలకు బదులుగా మత్స్యకార సొసైటీల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని కోరారు.అనంతరం మండల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా పల్లెమోని సుదర్శన్ ముదిరాజ్ వెల్జాల్,ఉపాధ్యక్షులు సప్పిడి మల్లేష్ ముదిరాజ్ చౌదర్ పల్లి,కార్యదర్శి రాజమణి రవి ముదిరాజ్,ప్రధాన కార్యదర్శిగా నూకం మహేష్ ముదిరాజ్,పుట్ట పాండు ముదిరాజ్, చప్పిడి తిరుపతి ముదిరాజ్ వెంకటరావుపేట్,సలహాదారులు రొయ్యల యాదయ్య ముదిరాజ్,కావలి పరశురాములు ముదిరాజ్, కోశాధికారులు శివానంద్ ముదిరాజ్ పడకల్,ఆర్ మల్లేష్ ముదిరాజ్ ఎడవల్లి,



కార్యవర్గ సభ్యులు గొర్రె మల్లేష్ ముదిరాజ్ వెంకటాపూర్,బయ్య శీను ముదిరాజ్ మాదాయ పల్లి,చింతకాయల లక్ష్మణ్ ముదిరాజ్ వెల్జాల్, ఇంజమూరి నరసింహ ముదిరాజ్ వెల్జాల్,చప్పిడి హుస్సేన్ ముదిరాజ్ వెంకటరావుపేట్,ముక్తాల రవి ముదిరాజ్ వెంకటరావుపేట్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భక్కి కుమార్ ముదిరాజ్,బాల కిష్టయ్య ముదిరాజ్, దాస్యమోని చంద్రయ్య ముదిరాజ్,మాజీ ఉపసర్పంచ్లు పద్మ అనిల్ ముదిరాజ్,నరేష్ ముదిరాజ్ మెదక్ పల్లి,ముదిరాజ్ సంఘం మండల యూత్ అధ్యక్షుడు పుట్ట నాగరాజ్,రొయ్యల యాదయ్య,మాజీ ఎంపిటిసి వెంకటయ్య,అడ్వకేట్ రొయ్యల తిరుపతయ్య,నరేష్ ముదిరాజ్, ఈసారి శ్రీకాంత్ ముదిరాజ్,ఎఫ్ సి ఎస్ చైర్మన్ బొల్ల యాదగిరి,నూకం శేఖర్,బక్కి యాదగిరి,ముక్తాల రాజు ముదిరాజ్,బోళ్ల బాలయ్య,పుట్ట రాములు ముదిరాజ్,పుట్ట లక్ష్మణ్ ముదిరాజ్,పరిగే కృష్ణయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో ఛట్ పూజ వేడుకలకు ముందస్తు ఏర్పాట్లపై భక్తుల వినతి

**అల్వాల్ నవంబర్ 5 (జనంసాక్షి):**అల్వాల్‌లో ఈ నెల 7న జరగబోయే ఉత్తర భారత మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఛట్ పూజ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకొని, ఈ వేడుకలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని ఛట్ పూజ కమిటీ సభ్యులు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందించారు.ఈ వినతి పత్రం లో కమిటీ సభ్యులు చెరువు వద్ద భక్తుల ప్రవేశం సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు, ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు, శానిటేషన్ సదుపాయాలు, మరియు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని కోరారు. పూజ సమయంలో భక్తులు ఎక్కువగా చేరుకునే నేపథ్యంలో వాటిని అమలు చేయడం భక్తుల సంక్షేమానికి మరియు వేడుకల విజయవంతతకు ఎంతో ముఖ్యమని సభ్యులు తెలిపారు.పూజ సమయంలో భక్తులు పొరుగు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హాజరవుతారు కాబట్టి, ట్రాఫిక్ మరియు భద్రతా పరమైన సమస్యలు ఎదుర్కొన



కుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లికార్జున్ గౌడ్, అజిత్ సాయి, ఆంటోని రవికిరణ్, మరియు ఆదిత్య పాల్గొన్నారు. వినతి పత్రం అందుకున్న డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, భక్తుల సౌకర్యం వేడుకలు సజావుగా నిర్వహణ కోసం జోనల్ కమిషనర్ అనుమతి తో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సభ్యులు తెలిపారు.

# పశువుల సంత పునః ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్

**మర్పల్లి నవంబర్ 05 (జనంసాక్షి):** మంగళవారం మర్పల్లి మండలం కేంద్రంలో పశువుల సంతను పున ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు సురేష్ యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్పల్లి మండల కేంద్రంలో కొన్ని సంవత్సరాల నుండి పశువుల సంతను ఆగిపోయిందని ఎప్పటిలాగే ప్రతి మంగళవారం మార్కెట్ యార్డులో నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. పశువుల సంత లేకపోవడంతో పశువులు అమ్మకం కొనడం ఇబ్బందిగా మారిందని, ఇబ్బందులను తొలగించడం కోసమే పశువుల సంతను పునః ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించి రైతులను ఉన్నత స్థాయికి తీసుకు రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్



కమిటీ డైరెక్టర్లు, రైతులు, మోమిన్ పేట్, బంటారం, మర్పల్లి, మండలం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో

◆ ఏడి శంకర్ నాయక్‌కు సన్మానం



**తాండూరు,నవంబర్5(జనంసాక్షి):**కాంగ్రెస్ నాయకులు రాంజీ రాథోడ్ ఆధ్వర్యంలో తాండూర్ ఏడి శంకర్ నాయక్‌కు కాంగ్రెస్ గిరిజన నాయకులు ,రాజు రాథోడ్, గోవింద్ రాథోడ్, నర్సింగ్ రాథోడ్, చరణ్ పవార్‌తో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మట్లాడుతూ ఏడి శంకర్ నాయక్ తమ సొంత నియోజకవర్గంలో విధులు నిర్వ హించడం సంతోష దాయకం అని తెలిపారు. ప్రజలకు ప్రతిరోజూ అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తారని ఆషా భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా అంతరం తండా మరియు సంకిరెడ్డి పల్లి తండాల్లో నెల కొన్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఏడి శంకర్ నాయక్ సానుకూలంగా స్పందిస్తూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో,గ్రామస్తులు రాము ,దేవా , రాజేందర్, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పరుగు పందెం పోటీలకు బొంరాస్ పేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక





**బొంరాస్ పేట, నవంబర్ 5(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా బ్లాక్ గ్రౌండ్లో మంగళవారం నిర్వహించిన అథ్లెటిక్ పరుగు పందెం పోటీల్లో బొంరాస్ పేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎంపికైనట్లు పిఈటి శ్రీకాంత్ తెలిపారు. 100 మీటర్ల పరుగు పందెం 17 సంవత్సరాల బాలికల విభాగంలో మస్రత్ బేగం, 400 మీటర్ల పరుగు పందెం 17 సంవత్సరాల బాలుర విభాగంలో కే.రమేష్ రెండవ స్థానంలో ఎంపిక కావడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు వర్షం వ్యక్తం చేశారు.

# శామీర్ పేట్‌లో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్‌పేట, (జనంసాక్షి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఆలయం తరపున గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# కుంట కట్టపై రోడ్డు వెయ్యాలి



**శామీర్‌పేట్, (జనంసాక్షి):** రైతులు వ్యవసాయం చెయ్యడానికి వెళ్లే కుంటకట్ట రోడ్డును వేయించాలని గ్రామస్తులు కోరారు. మంగళవారం కేశవరం గ్రామ పంచాయతీలో కుంట కట్టపై రోడ్డును గ్రామ పంచాయతీ నిధు లతో వేయించాలని రైతులు కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. వరి కోత లప్పుడు వరి యంత్రం రావడానికి రోడ్డు సరిగా లేక గీత కార్మికులు ఉపాధి కోసం వెళ్ళేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రాములు గౌడ్, ప్రవీణ్ కుమార్,స్వామి, లింగం, కృష్ణ,మల్లేష్, వీర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై గుంతలు పూడ్చేదెప్పుడు



**చంపాపేట్,(జనంసాక్షి):**యాకుత్ పురా నియోజకవర్గం హైదరాబాద్ జిల్లా సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రధానరహదారిలోని హెూటల్ శ్రీ రాఘవేంద్ర ఉడిపి వద్దఏర్పడిన గుంతలతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఈరహదారిపై మహాత్మా గాంధీ బస్ స్టేషన్ చదర్ ఘాట్, మలక్ పేట్ చౌరస్తా, సైదాబాద్, మదన్నపేట్, ధోబిఘాట్, ఐ ఎస్ సదన్ చౌరస్తా, సంతోష్ నగర్ నుండి వేలాది వాహనాలు చంద్రా యాన్నా గుట్ట, బాలాపూర్, తుక్కుగూడ, మహేశ్వరం, కందుకూర్, కడ్తాల్, కల్వకుర్తి, శ్రీశైలం వైపు ప్రతీరోజు ఆర్టీసీ బస్సులు, కార్లు, లారీలు, ద్విచక్ర వాహనాలు వందల సంఖ్యలోవెళ్తుంటాయి. వర్షాలు పడితే నీటితో నిండిన గుంతలు కనబడకద్విచక్ర వాహనదారులు అదుపు తప్పిపడిపోతున్నారని, అధికారులు మరమ్మతు చేపట్టాలని వాహనదారులు మహిళలు విద్యార్థులు పెద్దలు కాలనీవాసులు కోరుతున్నారు.

# పకడ్బందీగా కుల గణన సర్వే

◆ **తలకొండపల్లి తహసిల్దార్ నాగార్జున ఎంపీడీవో శ్రీకాంత్**



**తలకొండపల్లి నవంబర్ 05(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా అధికారుల సమన్వయంతో నిర్వహిస్తామని తలకొండపల్లి తహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో శ్రీకాంత్ తెలిపారు.తలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయంలో కుల గణన సర్వేపై మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వివరాలను తెలియజేస్తూ తలకొండపల్లి మండలంలో మొత్తం 12,262 కుటుంబాలు ఉన్నాయని,సర్వే చేయడానికి 120,ఎన్యూమరేటర్లను నియమించామని తెలిపారు. ఒక్కొక్కరికి 150 వరకు కుటుంబాలను కేటాయించామని ఎన్యూమరేటర్ల పనితీరును తనిఖీ చేసేందుకు మండల స్థాయిలో 10మందికి ఒకరి చొప్పున సూపర్వైజర్‌లను నియమించామన్నారు.బుధవారం నుంచి శుక్రవారం(6,7,8)వరకు ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన వార్డుల్లో పర్యటించి కుటుంబాల సమాచార సేకరణ ప్రారంభించాలన్నారు.ఇంటి నెంబర్,యజమాని పేరు,చిరునామా నమోదు చేసిన అనంతరం స్టిక్కర్ అంటిస్తారని తెలిపారు.ఈనెల 9 తేదీన స్టిక్కర్ వేసిన ఇంటికి ఎన్యూమరేటర్ వెళ్లి సమగ్ర కుల గణన సర్వే వివరాలు నమోదు చేసుకుంటారని అన్నారు.ప్రతి కుటుంబ యజమాని సర్వే చేయడానికి వచ్చిన అధికారులకు సహకరించి పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని ప్రజలను కోరారు.

# గిరిజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో

◆ **ఏడి శంకర్ నాయక్‌కు సన్మానం**



**తాండూరు, నవంబర్ 5(జనంసాక్షి):** కాంగ్రెస్ నాయకులు రాంజీ రాథోడ్ ఆధ్వర్యంలో తాండూర్ ఏ డి శంకర్ నాయక్‌కు కాంగ్రెస్ గిరిజన నాయకులు ,రాజు రాథోడ్ , గోవింద్ రాథోడ్ , నర్సింగ్ రాథోడ్ , చరణ్ పవార్ తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏడి శంకర్ నాయక్ తమ సొంత నియోజక వర్గంలో విధులు నిర్వ హించడం సంతోష దాయకం అని తెలిపారు. ప్రజలకు ప్రతిరోజూ అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా అంతరం తండా మరియు సంకిరెడ్డి పల్లి తండాల్లో నెల కొన్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఏడి శంకర్ నాయక్ సానుకూలంగా స్పందిస్తూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో,గ్రామస్తులు రాము ,దేవా , రాజేందర్, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**కోట్‌పల్లి, నవంబర్ 05(జనంసాక్షి):** మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బోయిని మహేందర్, కరీంపూర్ గ్రామానికి చెందిన సాధత్‌లు గత వారం రోజుల క్రితం జరిగిన గృహప్రవేశాలకు మంగళవారం వికారాబాద్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనిల్ తో కలిసి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోట్ పల్లి మండలంలోని బార్వాదు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి గారి భార్య నరసమ్మ, మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం అల్లుడు, సఫాయి కార్మికుడు బందెయ్య, కొత్తపల్లి గ్రామానికి చెందిన నాయకులు వెంకటయ్య లు ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకున్న వికారాబాద్ మాజీ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు ఆనందు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కోట్ పల్లి మండల అధ్యక్షులు సుందరి అనిల్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ మల్లన్న, మండల జనరల్ సెక్రటరీ నర్సిములు, యూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మైనారిటీ ప్రెసిడెంట్ హాజీ మస్తాన్, గ్రామ యూత్ అధ్యక్షులు మహబూబ్ పటేల్, కరీం, రషీద్, అప్పు సిద్దిక్, కావలి రాజు హుస్సేన్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# చేవెళ్ల రైతు బజార్‌ను వినియోగంలోకి తీసుకువస్తాము

◆ **మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్**



**చేవెళ్ల,నవంబర్ 05 (జనంసాక్షి):** రైతు బజారును వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని రైతు బజార్ ను పర్యటించి పేరుకుపోయిన చెత్తాచెదారం , వ్యర్థపదార్థాలను జెసిబి సహాయంతో తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతు బజార్ ను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు కూరగాయలు రైతు బజార్లోని క్రయవి క్రయాలు జరపాలని సూచించారు. వికారాబాద్ వైపు వెళ్లే మార్గంలో కూరగాయలు అమ్మే దుకా ణాల ద్వారా రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉంటుందని మరియు బస్టాండ్ ముందు ఉన్న పూల దుకాణాలను రైతు బజార్లో ఏర్పాటు చేసుకోవాలని పూల విక్రయదారులను కోరారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా రైతు బజార్ లోనే క్రయవిక్ర యాలు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతు బజార్ అభివృద్ధిలో కూరగాయల, పూల విక్రయ దారులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బెగరి రాములు, డైరెక్టర్లు మల్లేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

◆ **నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి**





**బొంరాస్, పేట,నవంబర్ 5(జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ల గ్రామ శివారులోని కాకరవాణి ప్రాజెక్టులో తెలంగాణ ప్రభుత్వం అందజేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి వికారాబాద్ జిల్లా మత్స్య శాఖ అధికారి వెంకయ్యతో కలిసి ప్రాజెక్టులో చేప పిల్లలను వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం మొత్తం 30 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయని,వాటిలో 1,085 మంది సభ్యులు ఉన్నారన్నారు.కాకరవాణి ప్రాజెక్టు 151 హెక్టార్లకు గాను మొత్తం ఒక లక్ష 13వేల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి,కాడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి,ఎంపీడీవో వెంకన్ గౌడ్, ఎంపీఓ మహేష్ కుమార్, పిఏసిఎస్ అధ్యక్షులు జయకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, కోస్గీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, నాయకులు రామచంద్రారెడ్డి, నరసింహనాయుడు, వెంకటయ్య ,మల్లేష్, దేశ్య నాయక్, గ్రామ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రాములు, పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, ఏఈవో శైలజ, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**శామీర్‌పేట, (జనంసాక్షి) :** ఉమ్మడి శామీర్‌పేట మండలంలో ఘనంగా నాగల చవితి వేడుకలు మంగళవారం జరుపుకున్నారు. కార్తీక మాసంలో వచ్చే చవితి నాడు భక్తులు పుట్టల వద్ద పూజలు నిర్వహించి పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాలలో భక్తులు పుట్టల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఎంతో వైభవంగా నాగల చవితి వేడుకలను నిర్వహించారు. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాలలో నాగశిలలకు పసుపు, కుంకుమ, పూలతో ఎంతో సుందరంగా అలంకరించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి పుట్టల వద్ద, నాగ శిలల వద్ద పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

# జగద్గిరిగుట్ట సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు




**కూకట్‌పల్లి, నవంబర్ 05(జనంసాక్షి):** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజే శారు. అనంతరం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో రాత్రి సమయంలో కొంతమంది యువకులు తిరుగుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతు న్నట్లు చెప్పారు. అంతేకాకుండా కాలనీవాళ్లు కాకుండా వేరే కాలనీకి చెందిన యువకులు వచ్చి రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారని అట్లాంటి వారికి పెట్రోలింగ్ పోలీసులు ద్వారా గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి వినని యెడల యాక్షన్ తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని రంగారావు కోరారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు స్కంధవి ఎంపిక



**శామీర్‌పేట్,(జనంసాక్షి):** 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 1న కీసర లోని సెరినిటీ పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 14 బాలికల విభాగంలో శామీర్ పేట మండలం మజీద్ పూర్ లోని జైన్ హెరిటేజ్ కేంబ్రిడ్జ్ పాఠశాల విద్యార్థిని , కేశవరం గ్రామానికి చెందిన మేడోజి స్కంధవి రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక కావడం జరిగింది.ఈ నెల 7,8 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆతిథ్యం ఇవ్వనున్నది. రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ఆట ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎదగాలని పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు , పీఈటీలు హర్షం వ్యక్తం చేస్తూ స్కంధవికి ఆశీస్సులు మరియు అభినందనలు తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీ ఏకగ్రీవం



**కొడంగల్, నవంబర్05(జనంసాక్షి):** కొడంగల్ మండలంలోని ఉడి మేశ్వరం గ్రామంలో మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీని కొడంగల్ తాలూకా మున్నూరు కాపు సంఘం నాయకులు బాకారం చంద్రశేఖర్, అరిగే అనంత ప్రసాద్, బాకారం మల్లయ్యల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు గంగాపోళ్ల నరసింహారెడ్డి, సలహాదారులుగా గంగాపొల్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు పడమటి మాసప్ప, ఉపాధ్యక్షులు మున్నూరు బాలరాజు, సహా ఉపాధ్యక్షులు గంగాపోళ్ళ రాములు, ప్రధాన కార్యదర్శి మున్నూరు శంకరప్ప, సహాయ కార్యదర్శి గంగాపొల్ల సురేష్, ప్రచార కార్యదర్శి కాన గడ్డ శ్రీనివాస్, కోశాధికారి బూరుగుపల్లి జనార్ధన్, కార్యవర్గ సభ్యులుగా చేయడం రఘు వర్ధలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సమావేశంలో తాలూకా కమిటీ నాయకులు సిరుసాని శామ్, మున్నూరు బుచ్చప్ప, యువక మండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొంకూర్ నరేష్ కుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వాస్కులర్ విభాగంలో వెయ్యి మార్క్ దాటినా ఫిస్టుల ఆర్టిరియావెనస్ సర్జరీస్



**ఖైరతాబాద్, నవంబర్ 05 (జనంసాక్షి) :** నిమ్స్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా 10 నెలల్లోనే వాస్కులర్ సర్జరీ విభాగంలో ఫిస్టుల ఆర్టీరియా వెనస్ సర్జరీలు సుమారు 1000 పైగా దాటాయి. గత సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 1000 సర్జరీస్ జరిగితే ఈ సంవత్సరం జనవరి 2024 నుండి అక్టోబర్ 2024 వరకు 1000 సర్జరీస్ చేసి గత సంవత్సరం రికార్డును బద్దలు కొట్టి చరిత్రను తిరగ రాసారు. గత ఏడాది 12 నెలల్లో 1000 సర్జరీస్ చెయ్యగా ఈ సంవత్సరం 10 నెలల్లోనే 1000 సర్జరీస్ చేసి రికార్డ్ సృష్టించారు. ఈ సందర్భంగా వాస్కులర్ సర్జరీ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ప్రో.సందీప్ మహాపాత్ర ఆధ్వర్యంలో డైరెక్టర్ నగరి భీరప్పతో కలిసి కేక్ కట్ చేసి వేడుక చేసుకున్నారు. ఈ సర్జరీస్ లో పాల్గొన్న డా. అనూష, మరియు డిపార్ట్మెంట్ కు సంబందించిన డాక్టర్లను, నర్సింగ్ స్టాఫ్ ను డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రో.నిమ్మ సత్యనారాయణ, డిప్యూటీ మెడికల్ సూపర్నెంట్ కృష్ణ రెడ్డి, డిపార్ట్మెంట్ డాక్టర్స్ పాల్గొన్నారు.

## తైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించిన వైష్ణవి

- అభినందించిన మాస్టర్ మనోహర్



**తాండూరు, నవంబర్ 5(జనంసాక్షి):** ఇటీవల గోవాలో నిర్వహించిన తైక్వాండో విఫా జీవిన్ ఇండియా ఓపెన్ ఇంటర్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్ పోటీలలో -2024 లో కే.వైష్ణవి గోల్డ్ మెడల్ సాధిం చారు. మాస్టర్లు పవన్ తేజ, కుశాల్ ,సీనియర్ మాస్టర్ మనోహర్ వద్ద ప్రతినిత్యం శిక్షణ తీసుకుంటూ ఇటివల నిర్వహించిన తైక్వాండో పోటీలలో వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ఆమె తల్లితండ్రులు శశికళ కే. శ్రీనివాస్‌తో పాటు పలువురు అభినందించారు.ఈ సందర్బంగా మాస్టర్ మనోహర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు జరుగుతున్నా యని,ఇటువంటి వాటిని నివారించేందుకు తైక్వాండో మార్శల్ ఆర్ట్స్ ఉపయోగ పడుతుందని అన్నారు. ముఖ్యంగా బాలికలు తనను తాను రక్షించేందుకు ఎంతగానో వీలుగా ఉంటుందని స్పష్టం చేశారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం



**మర్పల్లి నవంబర్ 05 (జనంసాక్షి):** ఆపదలో ఉన్న పేద కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా ఉపయోగ పడుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి మర్పల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వైస్ చైర్మన్‌కు సన్మానం

- రంగారెడ్డి జిల్లా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అమృత,కు ఘన సన్మానం



తలకొండపల్లి నవంబర్05(జనంసాక్షి):తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో పురాతనమైన ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి ఇటీవల ఏర్పాటు చేశారు.దేవదాయ నిర్మాణ కమిటీలో ఎస్సీ మహిళ కాకి అమృత,ను దేవాలయం వైస్ చైర్మన్,గా నియమించిన సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జినుకుంట్ల భాస్కర్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహ్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ కర్నె శ్రీశైలం ఆశయం వైపు అడుగులు వేస్తూ,హిందూ సమాజం మార్పును కోరుకుంటుంది అనడానికి ఈ సంఘటననే నిదర్శనం అని అన్నారు.ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఈ మార్పునే కోరుకుంటు ందని కులాంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలని,హిందువులంతా సంఘటితంగా సమన్వయంతో మెలగాలని,హిందూ సమాజ పునాదులలో దళితుల యొక్క భాగస్వామ్యం ఉందని సమాజమంతా గమనించాలన్నారు.రాంపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని హిందూ సమాజ కార్యక్రమాలలో దళితులను భాగస్వామ్యం చేయవలసిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కాకీ వినోద్ మాట్లాడుతూ ఒక దళిత మహిళలకు ఈ సామాజిక గౌరవం అందించిన రాంపూర్ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి,శ్రీనివాసచారి,కాకి కృష్ణ,ఆలయ పూజారి నర్సింహ్మా అయ్యగారు, తలకొండపల్లి మండల అధ్యక్షులు చెన్నం శెట్టి పవన్,మీడియా కన్వీనర్ శ్రీశైలం,ఎంగి రాజు,మహేష్,రాజు,దేవేందర్,వెంకటయ్య,కాకి శివ,మీసాల పర్వతాలు,ప్రవీణ్,గ్రామ పెద్దలు యువకులు సైతం పాల్గొన్నారు.

## విశిష్ట సేవలందిస్తున్న లైన్స్ క్లబ్ సేవలు మరువలేనివి : కాంగ్రెస్ నేత బండి రమేష్



**కూకట్పల్లి, నవంబర్ 05(జనంసాక్షి):** ప్రపంచవ్యాప్తంగా లైన్స్ క్లబ్ సేవలు అవసరమైన ప్రతి సందర్భంలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని బహుశా ఇలాంటి సంస్థ ప్రపంచంలోనే మరొకటి లేదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బాలనగర్ లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన హాస్పిటల్ ఎక్స్టెన్షన్ బ్లాక్‌కు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ప్రజలు ఆపద సమయంలో ఉంటే తన ఆపన్న హస్తాన్ని ఇచ్చి లైన్స్ క్లబ్ ఆదుకుంటుందన్నారు. ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు. జబ్బు వచ్చిన తర్వాత చికిత్స తీసుకునే కంటే ఆ జబ్బు రాకుండా చూసుకోవడం మంచి పరిణామం అని రమేష్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సేవలు గ్రామాల్లోకి సైతం విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పులి శివకుమార్ గౌడ్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, సంజీవ, మధు గౌడ్, బాల నరసింహ, అనిల్, నరేందర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ కమిటీలో సీనియర్లకు అవకాశం కల్పించాలి

- అవగాహన లేని నాయకులకు అవకాశం కల్పిస్తే పార్టీకి త్రీవ నష్టం
- ఇందిరమ్మ ఇండ్ల కమిటీలపై అన్యాయం చేస్తే పీసీసీ చీఫ్‌కు ఫిర్యాదు చేస్తా
- రంగారెడ్డి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్



**ఎల్బీనగర్, నవంబర్ 5 (జనంసాక్షి):** ఇందిరమ్మ కమిటీలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన నాయకులకు మరియు కార్యకర్తలకు లిఇందిరమ్మ ఇండ్లలి లబ్ధిదారుల ఎంపికను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు.గత 30 ఏళ్లుగా పార్టీ అధికారంలో లేకపోయినా కష్ట కాలంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పార్టీ జెండానే నమ్ముకుని ఉన్న కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో అవకాశం కల్పించాలని ఆయన కోరారు.రంగారెడ్డి జిల్లా పరిధిలోని గ్రామపంచాయతీ మండల కమిటీలి మరియు లివార్డ్ కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ కమిటీలో లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని అన్నారు .ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండాను మోసిన వారిని కాదని పారాచూట్ల పార్టీ మారి వచ్చిన నాయకులకు ఇంద్రమ్మ ఇండ్ల కమిటీలో అవకాశం కల్పిం చవద్దు అని అన్నారు. పార్టీ పట్టిష్ట కోసం పనిచేస్తున్న నాయకులను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. పార్టీ క్యాడర్ పట్ల అవగాహన లేని నాయకు లకు అవకాశం కల్పిస్తే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతు oదని తెలిపారు. ఇందిరమ్మ కమిటీలో ఎవరికి అవకాశం ఇస్తారో అంటూ పార్టీ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారని పార్టీకి అందుబాటులో ఉండే కార్యకర్తలకు నాయకులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా పార్టీని నమ్ముకున్న వారికి కాకుండా పార్టీ మారి వచ్చి న వారికి ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో అవకాశం కల్పిస్తే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు పార్టీ పెద్దలు దృష్టికి తీసుకెళ్తాను అన్నారు.

## 13 లక్షల వ్యయంతో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**అల్వాల్ నవంబర్ 5 (జనంసాక్షి):** మచ్చ బొల్లారం జిఎంఆర్ కాలనీలో పార్క్ అభివృద్ధి కోసం 13 లక్షల రూపాయల వ్యయంతో పనులకు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ శంకుస్థాపన చేశారు. ఆయన బోర్వెల్ ప్రారంభోత్సవం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ పార్క్‌లో హరిత పర్యావరణం, నడక మార్గం, పక్కన మొక్కల నాటడం, బెంచీలు, ఆట పరికరాలు తదితర సదుపాయాల తో కూడిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రమేష్, సభ్యులు గురునాథ్, రమేష్ రావు, నరేందర్ రెడ్డి, బబ్లు, రామ్ నాథ్, జనార్ధన్, రావత్, రమేష్ జాంగ్ర, పాండు రంగారెడ్డి, చంద్రకళ, నరసమ్మ, మచ్చ బొల్లారం నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆనంద్, ఆర్టికల్చర్ అధికారి నవీన్ పాల్గొన్నారు.